నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
03.
19 మార్చి 2025
పేజీలు 8



### పూర్ణిమా దేవి బర్మన్

టైమ్ మ్యాగజైన్ 'ఉమెన్ ఆఫ్ ది ఇయర్– 2025' జాబితాను ఫిబ్రవరి 21న విడుదల చేసింది. దీనిలో భారత్‌కు చెందిన జీవ శాస్త్రవేత్త, వన్యప్రాణి సంరక్షకురాలు పూర్ణిమా దేవి బర్మన్ ఉన్నారు. 13 మంది మహిళలతో విడుదల చేసిన ఈ జాబితాలో పూర్ణిమా దేవి ఒక్కరే భారత మహిళ కావడం విశేషం. అసోంలో గ్రేటర్ అడ్జంటర్ అనే జాతి కొంగల సంరక్షణకు ఆమె ఎంతో కృషి చేశారు.

# చాంపియన్స్ ట్రోఫీ-2025

**పుష్కరకాలం (2013) తర్వాత భారత్ చాంపియన్స్ ట్రోఫీ గెలిచింది. ఫైనల్లో న్యూజిలాండ్‌పై 4 వికెట్ల తేడాతో భారత్ విజయం సాధించింది. ఈ ట్రోఫీని అత్యధికంగా మూడోసారి భారత్ గెలుచుకుంది. 2002లో శ్రీలంకతో కలిసి సంయుక్తంగా ఒకసారి, 2013లో రెండోసారి నెగ్గింది. ఆస్ట్రేలియా రెండు టైటిళ్లతో రెండోస్థానంలో ఉంది. కానీ అప్పుడు, ఇప్పుడు కప్ గెలిచిన జట్టులో ముగ్గురు సభ్యులు మాత్రం మారలేదు. వాళ్లే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రవీంద్ర జడేజా. ఈ ట్రోఫీలో రోహిత్ శర్మ సారథిగా వ్యవహరించారు. ఫైనల్లో ఉత్తమ ప్రదర్శనతో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.**

- మినీ ప్రపంచ కప్‌గా పిలిచే 'చాంపియన్స్ ట్రోఫీ' తొలిసారి 1998లో నిర్వహించారు. ప్రారంభంలో విజేతగా నిలిచిన జట్టు సభ్యులకు తెల్ల కోటు ఇచ్చే సంప్రదాయం లేదు. ఆరో ఎడిషన్ (2009) నుంచి దీన్ని ప్రారంభించారు.
- ఈ ట్రోఫీని ప్రారంభంలో ఐసీసీ నాకౌట్ ట్రోఫీ అని పిలిచేవారు. 2002లో చాంపియన్స్ ట్రోఫీగా మార్చారు. 2009 చాంపియన్స్ ట్రోఫీకి దక్షిణాఫ్రికా ఆతిథ్యమిచ్చింది. ఈ టోర్నీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను ఓడించి ఆస్ట్రేలియా విజేతగా నిలిచింది. అప్పుడు ఆసీస్ ఆటగాళ్లు వైట్ బ్లేజర్స్ ధరించి సంబరాలు చేసుకున్నారు.

**తెల్ల కోటే ఎందుకు?**

- విజేతగా నిలిచిన జట్టు సభ్యులకు తెల్ల కోటే ఇవ్వడానికి కారణం ఉంది. ఈ వైట్ సూట్ ఆటగాళ్ల గొప్పతనం, దృఢ సంకల్పాన్ని సంగ్రహించే 'గౌరవ బ్యాడ్జ్' అని ఐసీసీ అభివర్ణించింది. ఈ తెల్లకోటు చాంపియన్లు అలంకరించే గౌరవ చిహ్నం. ట్రోఫీ కోసం ప్లేయర్లు చేసిన అవిశ్రాంత కృషిని, భావితరాలకు స్ఫూర్తినిచ్చే అంశాలను ఈ బ్లేజర్స్ ప్రతిబింబిస్తాయని పేర్కొంది. ఐసీసీ నిర్వహించే వన్డే వరల్డ్ కప్, టీ20 ప్రపంచ కప్, టెస్టు చాంపియన్‌షిప్ లాంటి టోర్నీల్లో తెల్ల కోటు సంప్రదాయం లేదు.

| గ్రూప్–ఎ | గ్రూప్–బి |
|---|---|
| బంగ్లాదేశ్ | అఫ్గానిస్థాన్ |
| భారతదేశం | ఆస్ట్రేలియా |
| న్యూజిలాండ్ | ఇంగ్లండ్ |
| పాకిస్థాన్ | దక్షిణాఫ్రికా |

**అవార్డులు**

- ఫైనల్ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్– రోహిత్ శర్మ
- ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ– రచిన్ రవీంద్ర
- అత్యధిక వ్యక్తిగత స్కోర్ చేసింది– ఇబ్రహీం జద్రాన్ (177)
- బెస్ట్ బౌలర్– మ్యాట్ హెన్రీ, 5/42
- అత్యధిక ఫోర్ (17)లు కొట్టింది– బెన్ మాథ్యూ డకెట్ (ఇంగ్లండ్)
- అత్యధిక సిక్సర్లు (6) కొట్టింది– ఇబ్రహీం జద్రాన్ (అఫ్గానిస్థాన్), జోష్ ఇంగ్లిష్ (ఆస్ట్రేలియా)
- భారత్ నుంచి సెంచరీలు చేసింది– విరాట్ కోహ్లి (100), శుభ్‌మన్ గిల్ (101)
- దక్షిణాఫ్రికా అత్యధికంగా 7 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌పై గెలిచింది
- దక్షిణాఫ్రికా అఫ్గానిస్థాన్ పై 107 పరుగుల తేడాతో గెలిచింది
- ఈ టోర్నీలో అత్యధిక సార్లు గెలిచిన టీం– భారత్ (5 సార్లు)
- ఒక్క మ్యాచ్ గెలవని జట్టు– ఇంగ్లండ్
- అత్యధిక పరుగులు సాధించిన టీమ్ న్యూజిలాండ్. దక్షిణాఫ్రికాపై 362/6 చేసింది
- 10వ చాంపియన్స్ ట్రోఫీని 2029లో భారత్‌లో నిర్వహిస్తారు
- న్యూజిలాండ్ కెప్టెన్ మైకేల్ సాంట్నర్
- భారత్ చాంపియన్స్ ట్రోఫీలో ఫైనల్‌కు 2000, 2002, 2013, 2017, 2025లో చేరింది.
- ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది.
- ఈ ట్రోఫీలో ఒక్క మ్యాచ్‌లో కూడా టాస్ నెగ్గకుండా ట్రోఫీని గెలుచుకున్న ఏకైక జట్టుగా భారత్ నిలిచింది.
- రోహిత్ శర్మ (ఇండియా) వన్డేల్లో వరుసగా 12 సార్లు టాస్ ఓడారు. అత్యధిక సార్లు టాస్ ఓడిన బ్రియన్ లారా రికార్డును రోహిత్ శర్మ సమం చేశాడు.
- భారత్‌కు ఇది వరుసగా రెండో ఐసీసీ టైటిల్. గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచింది.
- రోహిత్ శర్మ న్యూజిలాండ్‌పై 1000 వన్డే పరుగులు చేశాడు.
- రోహిత్ శర్మ టోర్నమెంట్ ఫైనల్‌లో తొలి అర్ధ సెంచరీ చేశాడు.
- రోహిత్ శర్మ కెప్టెన్‌గా 2500 వన్డే పరుగులు చేశాడు.
- 2024 టీ20 ప్రపంచ కప్, 2025 చాంపియన్స్ ట్రోఫీని గెలిచిన జట్లలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి సభ్యులు
- శ్రేయాస్ అయ్యర్ న్యూజిలాండ్‌పై 1000 అంతర్జాతీయ పరుగులు చేశాడు.
- రోహిత్ శర్మ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును గెలుచుకున్న తొలి కెప్టెన్‌గా నిలిచాడు.
- ధోని తర్వాత బహుళ ట్రోఫీలను గెలుచుకున్న రెండో భారత కెప్టెన్ అయ్యాడు.
- చాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న దేశాల సంఖ్య– 6
- భారత్ (2002, 2013, 2025), ఆస్ట్రేలియా (2006, 2009), న్యూజిలాండ్ (2000), శ్రీలంక (2002), వెస్టిండీస్ (2004), పాకిస్థాన్ (2017).
- చాంపియన్స్ ట్రోఫీని నిర్వహించిన దేశాల సంఖ్య– 9
- చాంపియన్స్ ట్రోఫీని ఇంగ్లండ్ 3 సార్లు (2004, 2013, 2017), వేల్స్ 2 సార్లు (2013, 2017), ఒకసారి బంగ్లాదేశ్, కెన్యా, శ్రీలంక, ఇండియా, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, అరబ్ ఎమిరేట్స్ నిర్వహించాయి.

**భారత గెలిచిన ఐసీసీ ట్రోఫీలు**

| | |
|---|---|
| వన్డే ప్రపంచకప్– | 1983, 2011 |
| చాంపియన్స్ ట్రోఫీ– | 2002, 2013, 2025 |
| టీ20 వరల్డ్ కప్– | 2007, 2024 |

**చాంపియన్స్ ట్రోఫీ–2025 ప్రైజ్‌మనీ**

- మొత్తం ప్రైజ్‌మనీ– 69 లక్షల డాలర్లు (రూ.60 కోట్లు)
- విజేతకు– 22 లక్షల 40 వేల డాలర్లు (రూ.19 కోట్ల 47 లక్షలు)
- సెమీఫైనలిస్ట్‌కు– 5 లక్షల 60 వేల డాలర్లు (రూ. 4 కోట్ల 86 లక్షలు)




- రెండో స్థానంలో నిలిచిన న్యూజిలాండ్‌కు– రూ. 9.72 కోట్లు
- సెమీస్‌లో ఓడిన ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాకు– రూ. 4.86 కోట్ల చొప్పున

**కోహ్లి.. రోహిత్**

- గతేడాది టీ20 ప్రపంచకప్ ఫైనల్లో కోహ్లి 76 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచి 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' గెలుచుకున్నాడు.
- చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో రోహిత్ కూడా 76 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

**రో. కో షాందా(చా)ర్**


- రోహిత్, కోహ్లికి ఇది నాలుగో ఐసీసీ ట్రోఫీ విజయం.
- రోహిత్ 2007 టీ20 వరల్డ్ కప్, 2013 చాంపియన్స్ ట్రోఫీ, 2024 టీ20 వరల్డ్ కప్, 2025 చాంపియన్స్ ట్రోఫీల్లో సభ్యుడు.
- కోహ్లి 2011 వన్డే ప్రపంచ కప్, 2013 చాంపియన్స్ ట్రోఫీ, 2024 టీ20వరల్డ్ కప్, 2025లో గెలిచిన జట్టులో సభ్యుడు.
- ధోనీ తర్వాత భారత్‌కు రెండు ఐసీసీ ట్రోఫీలు అందించిన సారథి రోహిత్ శర్మ (2024 టీ20 వరల్డ్ కప్, 2025 చాంపియన్స్ ట్రోఫీ)
- ఐసీసీ వన్డే ఈవెంట్ ఫైనల్లో ఇది మూడో హయ్యెస్ట్ రన్ చేజింగ్. శ్రీలంకతో 2011 వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో ఇండియా 277/4 స్కోరు చేయగా, 2000 చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఇండియాపై న్యూజిలాండ్ 265/6 టార్గెట్ చేజ్ చేసింది.
- భారత్ తరపున అత్యధిక మ్యాచ్‌లు ఆడిన రెండో ఆటగాడు కోహ్లి. మూడు ఫార్మాట్లలో కలిపి విరాట్ 550 మ్యాచ్‌లలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. సచిన్ 664 మ్యాచ్‌లతో టాప్‌లో ఉన్నాడు. 538 మ్యాచ్‌లతో ధోని, 509 మ్యాచ్‌లతో ద్రవిడ్ మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నారు.
- చాంపియన్స్ ట్రోఫీ ఒక మ్యాచ్‌లో అత్యధిక స్కోరు సాధించిన కివీస్ ప్లేయర్ రచిన్ రవీంద్ర (263). 2017లో విలియమ్సన్ 244 పరుగుల రికార్డును అధిగమించాడు. ఓవరాల్‌గా ఓ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా వెస్టిండీస్ బ్యాటర్ క్రిస్ గేల్ (474 పరుగులు) టాప్‌లో ఉన్నాడు.

**కరెంట్ అఫైర్స్**


**అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ)**

- ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (అంతర్జాతీయ క్రికెట్ మండలి) అనేది ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ పోటీలను నియంత్రించే సంస్థ.
- 1909లో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా ప్రతినిధులు దీన్ని ఇంపీరియల్ క్రికెట్ కాన్ఫరెన్స్ పేరుతో స్థాపించారు. 1965లో దీన్ని 'ఇంటర్నేషనల్ క్రికెట్ కాన్ఫరెన్స్'గా మార్చారు.
- 1989లో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌గా మార్పు చేశారు.

## వివరాలు



నిర్వహించిన తేదీ– ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు
నిర్వాహకులు– అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్
క్రికెట్ రకం– వన్డే ఇంటర్నేషనల్
టోర్నమెంట్ ఫార్మాట్లు– గ్రూప్ దశ, నాకౌట్ దశ
ఆతిథ్య దేశం– పాకిస్థాన్
పాల్గొన్న దేశాలు– 8
ఆడిన మ్యాచ్‌లు– 15
తొలి మ్యాచ్ వేదిక– నేషనల్ స్టేడియం కరాచీ
తొలి మ్యాచ్ విజేత– న్యూజిలాండ్ పాకిస్థాన్‌పై 60 పరుగుల తేడాతో గెలిచింది
భారత్ తొలి మ్యాచ్– బంగ్లాదేశ్‌పై 6 వికెట్ల తేడాతో గెలిచింది
ఫైనల్ మ్యాచ్ వేదిక– దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం
ఫైనల్ మ్యాచ్ విజేత– భారత్ న్యూజిలాండ్‌పై 4 వికెట్ల తేడాతో గెలిచింది
నమోదైన సెంచరీలు– 14 ఫోర్‌లు– 144
సిక్స్‌లు– 33
అత్యధిక పరుగులు– రచిన్ రవీంద్ర, 263 (న్యూజిలాండ్)
అత్యధిక వికెట్లు– మ్యాట్ హెన్రీ, 10 (న్యూజిలాండ్)
అత్యధిక మెయిడెన్‌లు– కగిసో రబాడా, 3 (దక్షిణాఫ్రికా)




## మాదిరి ప్రశ్నలు

1. చాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి సరైన వాక్యాలు ఏవి?
   ఎ) ఈ పోటీలను తొలిసారి బంగ్లాదేశ్‌లో నిర్వహించారు
   బి) 2025లో 9వ ఎడిషన్ పోటీలకు పాకిస్థాన్ ఆతిథ్యమిచ్చింది
   సి) ఫైనల్ పోటీలను దుబాయ్‌లోని 'దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం'లో నిర్వహించారు
   డి) పైవన్నీ సరైనవే
2. కింది వాక్యాల్లో సరైనవి ఏవి?
   1. చాంపియన్స్ ట్రోఫీ 2025 పోటీలను ఐసీసీ నిర్వహించింది
   2. 1909, జూన్ 15న ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా ప్రతినిధులు ఇంపీరియల్ క్రికెట్ కాన్ఫరెన్స్ పేరుతో స్థాపించారు
   3. 1965లో దీని పేరును 'ఇంటర్నేషనల్ క్రికెట్ కాన్ఫరెన్స్'గా మార్చారు
   4. 1989లో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)గా మారింది.
   ఎ) 2, 3 బి) 1, 2, 3
   సి) 1, 3, 4 డి) 1, 2, 3, 4
3. కింది వాక్యాల్లో సరైనవి ఏవి?
   ఎ) ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌గా మారింది (ఐసీసీ)– ప్రధాన కేంద్రం దుబాయ్ (యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్)
   బి) ప్రస్తుత ఐసీసీ చైర్మన్ జై షా
   సి) ప్రస్తుత ఐసీసీ డిప్యూటీ చైర్మన్ ఇమ్రాన్ ఖ్వాజా
   డి) పైవన్నీ సరైనవే
4. చాంపియన్స్ ట్రోఫీ–2025లో పాల్గొన్న దేశాలు ఎన్ని?
   ఎ) 11 బి) 12 సి) 9 డి) 8
5. చాంపియన్స్ ట్రోఫీ–2025కు సంబంధించి సరైనవి?
   ఎ) అత్యధిక పరుగులు– రచిన్ రవీంద్ర 263 (న్యూజిలాండ్)
   బి) అత్యధిక వికెట్లు మ్యాట్ హెన్రీ 10 (న్యూజిలాండ్)
   సి) అత్యధిక మెయిడెన్‌లు కగిసో రబాడ (దక్షిణాఫ్రికా) 3
   డి) పైవన్నీ సరైనవే
6. చాంపియన్స్ ట్రోపీ–2025లో ఒక్క మ్యాచ్ గెలవని దేశం ఏది?
   1. ఇంగ్లండ్ 2. భారత్
   3. పాకిస్థాన్ 4. బంగ్లాదేశ్
   ఎ) 1, 2 బి) 1, 3
   సి) 1, 3, 4 డి) 1, 4

**సమాధానాలు**

1–డి, 2–డి, 3–డి, 4–డి, 5–డి, 6–సి,

అనంతారపు కృష్ణయ్య
డైరెక్టర్
శ్రీసాయి కోచింగ్ సెంటర్
కోదాడ
9948750605

